RNI-TELTEL/2017/72695

14 జనవరి 2023

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :315

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## దళితుల పట్ల కేసీఆర్ సర్కార్ వివక్ష



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో గ్రామ దేవతలకు ఆదరణ కరువైందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బహుజనులు ఎక్కువగా ఆరాధించే దేవతల ఆలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేయడం లేదని ఆరోపించారు. హనుమకొండ జిల్లా ఐనవోలు మల్లన్నజాతర నేపథ్యంలో స్వామి వారికి ఆయన శుక్రవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ నియామకం విషయంలోనూ దళితురాలైన రాణి కుముదినికి అన్యాయం చేసిందన్నారు. ఈ వివక్ష అంతమొందాలంటే రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం రావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.

# కేసీఆర్‌తో గిరిధర్ గమాంగ్ భేటీ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఒడిశా మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ పార్లమెంటేరియన్, జాతీయ నేత గిరిధర్ గమాంగ్ శుక్రవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ప్రగతిభవన్‌లో జరిగిన ఈ భేటీలో గిరిధర్ గమాంగ్ కుమారుడు శిశిర్ గమాంగ్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా దేశంలోని వర్తమాన రాజకీయ పరిణామాలపై వారు సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందిన తర్వాత సీఎం కేసీఆర్‌తో కలిసి అడుగులు వేసేందుకు అనేక రాష్ట్రాల నుంచి పార్టీలు, నేతలు తమ సంసిద్ధతను వ్యక్తంచేస్తున్న తరుణంలో గిరిధర్ గమాంగ్ ఆయనతో భేటీ కావడంపై ఆసక్తి నెలకొన్నది. రాష్ట్రాలపై కేంద్రం అనుసరిస్తున్న వైఖరి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, వర్తమాన రాజకీయ పరిణామాలపై ఇరువురు నేతలు చర్చించినట్టు తెలిసింది.

ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ తొలి బహిరంగ సభకు ఢిల్లీ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, పినరాయి విజయన్, భగవంత్‌మాన్, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ సహా పలువురు నేతలు హాజరుకానున్నారు. ఈ సభ భారత రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నా యి. బీఆర్ఎస్ జాతీయ ఎజెండాను పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు వెల్లడించి అందుకు తగిన భవిష్యత్ కార్యాచరణను ఈనెల 18న నిర్వహించనున్న ఖమ్మం సభలో ప్రకటించే అవకాశం ఉన్నదని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒడిశా మాజీ ముఖ్యమంత్రి, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేత గిరిధర్ గమాంగ్ సీఎం కేసీఆర్‌తో భేటీ కావడంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. దశాబ్దాల కాలంపాటు కాంగ్రెస్ పార్టీలో ఉండి, 2015లో బీజేపీలో చేరిన గిరిధర్ గమాంగ్ కేసీఆర్‌తో సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకున్నది.



**9 పర్యాయాలు పార్లమెంటుకు ఎన్నిక**

ఒడిశా రాజకీయాల్లోనే కాదు, దేశ రాజకీయాల్లోనూ గిరిధర్ గమాంగ్‌కు ప్రత్యేకత ఉన్నది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న గమాంగ్ సొంతరాష్ట్రం నుంచి 9 పర్యాయాలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. 1972 నుంచి 2004 దాకా వరుసగా కోరాపుట్, లక్ష్మీపూర్ స్థానాల నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999 ఫిబ్రవరి 17 నుంచి డిసెంబర్ 6 వరకు సుమారు 10 నెలలపాటు ఒడిశా ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం వ్యవహారశైలి నచ్చక 2015లో ఆయన బీజేపీలో చేరారు. కాగా, గిరిధర్ సతీమణి హేమ గమాంగ్ 1999లో ఎంపీగా వ్యవహరించారు. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్‌కు మొక్కను అందించి స్వాగతం పలుకుతున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు దీవకొండ దామోదర్‌రావు. చిత్రంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, గిరిధర్ గమాంగ్ కుమారుడు శిశిర్ గమాంగ్ తదితరులు



## స్టార్టప్స్‌కు వెల్లువలా పెట్టుబడులు

- వినూత్న ఆలోచన, యోగ్యత ఉంటే చాలు
- ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్ వెల్లడి
- హైదరాబాద్‌లో డీవీసీ సంస్థ ప్రారంభం
- పెట్టుబడులపై టీ హబ్‌తో ఒప్పందం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వినూత్నమైన ఆలోచన, అం దుకు తగిన యోగ్యత ఉన్న అంకుర సంస్థల కు పెట్టుబడి నిధులు లభించడం సమస్యే కాదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కే తారకరామారావు చెప్పారు. తమ

వివరాలు 2లో..



## బాలింతలనూ కాపాడలేని ప్రభుత్వం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వైద్యం వికటించి మలక్ పేట ప్రభుత్వ ఆస్పత్రిలో ఇద్దరు బాలింతలు మృతి చెందిన ఘటన అత్యంత దారుణమని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆరోపించారు. హైదరాబాద్ లో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు కడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం.. కనీసం బాలింతలను కూడా కాపాడలేకపోతోందని విమర్శించారు. వైద్యం విషయంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోం దని, ప్రభుత్వ

వివరాలు 2లో..



భోగి మంటలతో, మీ సమస్యలన్నీ మటుమాయం కావాలి.
మీ ఇంట భోగభాగ్యాలు రావాలి.
రాష్ట్ర ప్రజలకు, భోగి సంక్రాంతి శుభాకాంక్షలు

## ఖమ్మం సభతో జాతీయ రాజకీయాల్లో పెను మార్పు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఖమ్మంలో ఈ నెల 18న జరిగే సభ జాతీయ రాజకీయాలను మలుపు తిప్పుతుందని మంత్రి హరీష్ రావు అన్నారు. కేసీఆర్ సత్తా ఏంటో ఖమ్మం సభ ద్వారా దేశానికి

వివరాలు 2లో..

# త్వరలో టీచర్ పోస్టుల భర్తీ




- నోటిఫికేషన్ జారీకి కసరత్తు
- పదోన్నతులు, బదిలీలపై సీఎం దృష్టి
- టీచర్లతోనే సమాజంలో మార్పు
- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- ఘనంగా యూటీఎఫ్ మహాసభలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి కసరత్తు జరుగుతున్నదని, నోటిఫికేషన్ విడుదలకు చర్యలు చేపడుతామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) ఐదో రాష్ట్ర మహాసభలు శుక్రవారం రంగారెడ్డి జిల్లా మన్నెగూడలోని బీఎంఆర్ కన్వెన్షన్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య అధ్యక్షతన జరిగిన సభలకు మంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. సమాజంలో ఉపాధ్యాయుల వల్లే మార్పు సాధ్యమని, విద్యార్థుల ఉన్నతికి వీరే మార్గదర్శకులని చెప్పారు. కరోనా వల్ల విద్యావ్యవస్థ అనేక సవాళ్లు ఎదుర్కొన్నదని.. టీవీలు, డిజిటల్ విధానంలో బోధనకు ఉపాధ్యాయులు అందించిన సహకారం గొప్పదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్రమశిక్షణ ఉన్న సంఘమని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తున్న ఉద్యోగాల్లో విద్యా శాఖవే ఎక్కువ ఉన్నాయని, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ప్రారంభమైందని, దీనిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించినట్టు వెల్లడించారు. కేరళ మాజీ మంత్రి, ప్రభుత్వ విప్ కేకే శైలజా టీచర్ మాట్లాడుతూ విద్యా రంగంలో మనువాద భావజాలాన్ని ప్రవేశపెట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదని, ఇది దేశానికే ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ పాలనలో నిరుద్యోగం పెరిగిపోయిందని, యువత ఉద్యోగాలు లేక, భావ ప్రకటనా స్వేచ్ఛ లేక పెడదోవ పడుతున్నారని తెలిపారు. ఫ్యూడల్ భావజాలాన్ని పెంచేందుకే కేంద్రం నూతన విద్యా విధానాన్ని రూపొందించిందని విమర్శించారు.

వివరాలు 2లో..

## కేసీఆర్ ప్రసంగం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుంది


**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సీఎం కేసీఆర్ పై మరోసారి ధ్వజమెత్తారు. మహబూ బాబాద్ లో కేసీఆర్ ప్రసం గంపై విమర్శనాస్త్రాలు సం ధించారు. కేసీఆర్ ప్రసం గం దెయ్యాలు వేదాలు వల్లించిన ట్టుందని తెలిపారు. "ప్రజల అభిప్రాయాలు గెలవాల ట... ఇచ్చిన హామీలు నెరవేర్చా లట.

వివరాలు 2లో..



## వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ప్రధానికి క్లాస్ తీసుకున్న పుతిన్

- వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన పుతిన్
- ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్ పై ఆగ్రహం
- నిధుల బదలాయింపుపై నిలదీసిన పుతిన్
- పిచ్చిచేష్టలు చేస్తున్నావా అంటూ ఫైర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రష్యా అధ్యక్షుడు వ్లాది మిర్ పుతిన్ తన క్యాబి నెట్ సహచరుడిపైనే చిందులు తొక్కిన ఘటన వెల్లడైంది. కొన్నిరో జుల కిందట రష్యా అధ్యక్ష కార్యాలయం ఓ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చింది. దేశాధ్యక్షుడు పుతిన్, మంత్రులు,

వివరాలు 2లో..

## ఉపాధ్యాయులను సర్, మేడమ్ అని పిలవొద్దు

**టీచర్ అనే పిలవండి**

**కేరళ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశం**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఉపాధ్యా యులు మహిళలా, పురుషులా అన్న దానితో నిమిత్తం లేకుండా వారిని 'సర్' లేదా 'మే డమ్' అని సంబోధించే బదులు 'టీచర్' అని పిలవాలని కేరళ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచించిం ది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఈ విషయమై నిబంధనలు జారీ చేయాలని సాధారణ విద్యా శాఖను ఆదేశించింది. ఉపాధ్యాయులను గౌరవంగా సర్ లేదా మేడమ్ అని పిలవడం కంటే

వివరాలు 2లో..

# పార్లమెంటు బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ ఖరారు

- 2024 ఎన్నికలకు ముందు మోడీ సర్కారుకు ఇదే చివరి బడ్జెట్..
- ఈ నెల 31 నుంచి ఏప్రిల్ 6 వరకు
- ఫిబ్రవరి 14 నుంచి మార్చి 12 వరకు తాత్కాలిక విరామం
- కేంద్ర పార్లమెంటు వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. ఈ నెల 31 నుంచి ఏప్రిల్ 6 వరకు బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. మొత్తంగా 66 రోజుల పాటు 27 సార్లు ఈ సమావేశాలు జరగనున్నాయి. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు మొదలవుతాయి. 66 రోజుల బడ్జెట్ సమావేశాలకు మధ్యలో కొన్ని రోజులు విరామం ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 14 నుంచి మార్చి 12 వరకూ బ్రేక్ ఇస్తారు. ఈ విరామంలో



పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు.. మంత్రుల డిమాండ్‌లను పరిశీలించి వాటి ఆధారంగా రిపోర్ట్‌లను రూపొందిస్తాయి. గతేడాది ఆగస్టులో

వివరాలు 2లో..

RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

## మర్రి చెన్నారెడ్డి జయంతి.. నేతల నివాళి



ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, మాజీ గవర్నర్ మర్రి చెన్నారెడ్డి 103 వ జయంతి. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద మర్రి చెన్నారెడ్డి రాక్ గార్డెన్ లో ఆయన జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఎంపీలు వివేక్ వెంకటస్వామి, కొండ విశ్వేశ్వర్ రెడ్డిలు పాల్గొని, ఆయన సమాధి వద్ద నివాళులర్పించారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ.. "మా నాన్న కాకా నేను చిన్నగా ఉన్నప్పుడు చెన్నారెడ్డి చేసిన మంచి పనులు మాకు చెప్పే వారు". చెన్నారెడ్డి దేశంలోనే ఉత్తమ అడ్మినిస్ట్రేటర్ అని కొనియాడారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చెన్నారెడ్డి పాత్ర మరువలేనిదన్నారు. చనిపోయే వరకు తెలంగాణ కోసం పరితపించిన నాయకుడు మర్రి చెన్నారెడ్డి అని వివేక్ పేర్కొన్నారు. మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రాజస్థాన్ లో బ్రహ్మ కుమారిస్ కు జాగా ఇచ్చింది చెన్నారెడ్డి అని అన్నారు. చెన్నారెడ్డి వలనే తెలుగు సినిమా పరిశ్రమ మద్రాసు పోకుండా ఇక్కడే స్థిర స్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. రాజ్యసభ సభ సభ్యుడు లక్ష్మణ్ మాట్లాడుతూ.. "పార్టీలతో సంబంధం లేకుండా ఆపదలో ఉన్న వారు ఇంటికి వెళితే చెన్నారెడ్డి ఆదుకునే వారని గుర్తు చేసుకున్నారు. గతంలో రాష్ట్రంలో పాత బస్తీలో అల్లర్లు జరిగితే.. మేము మా పార్టీ తరపున చెన్నారెడ్డి దగ్గరికి వెళితే ఆ సమస్యపై మాతో అర్ధ రాత్రి వరకూ మాట్లాడి ఆ సమస్య పరిష్కారం చేశారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో సమస్య వస్తే సీఎం, మంత్రులు పట్టించుకునే వారు దిక్కు లేదు. చెన్నారెడ్డి రాజకీయాలకు అతీతంగా ఉండే వారు. ఆయన కలలు కన్న తెలంగాణ వచ్చిన రోజే నిజమైన తెలంగాణ వచ్చినట్టు. అన్ని వర్గాలకు న్యాయం జరిగిన రోజే నిజమైన తెలంగాణ వచ్చినట్టు" అని అన్నారు.

### సీఎంగా, గవర్నర్‌గా మర్రి చెన్నారెడ్డి సేవలు

ఆంధ్రప్రదేశ్? రాజకీయాలపై మర్రి చెన్నారెడ్డి చెరగని ముద్ర వేశారు. రాజకీయ దురంధరుడిగా.. పరిపాలనాదక్షుడుగా ఆయన నడిచిన బాట అనితర సాధ్యమైనది. ప్రస్తుత వికారాబాద్? జిల్లా.. మార్పల్లి మండలం సిరిపురం గ్రామంలో శంకరమ్మ, లక్ష్మారెడ్డి దంపతులకు 1919 జనవరి 13న చెన్నారెడ్డి జన్మించారు. 1970 మధ్య కాలంలో ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, తమిళనాడు, పాండిచ్చేరి గవర్నర్‌గా పని చేశారు. 1978 జనవరి 18న కాంగ్రెస్(ఐ) రాష్ట్ర అధ్యక్ష పదవిని చేపట్టారు.
1978 ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నారెడ్డి కృషితో కాంగ్రెస్(ఐ) 180 స్థానాలు గెలుచుకుంది. చెన్నారెడ్డి 1978 మార్చి 6న సీఎం పదవి చేపట్టారు. 1989 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా పార్టీని విజయ పథంలో నడిపించారు. 1989 డిసెంబర్‌లో రెండోసారి సీఎం పదవి చెపట్టారు. ఆ తర్వాత ఎన్నికల్లో రాజకీయాలకు దూరమై మరణించే వరకూ ఇతర రాష్ట్రాల్లో గవర్నర్ గా కొనసాగారు. 1996 డిసెంబర్ 2న చెన్నారెడ్డి తుదిశ్వాస విడిచారు.

## ఎన్నికల్లో తెలుగుదేశంతో పొత్తుపై బీజేపీ క్లారిటీ



రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంతో పొత్తు పెట్టుకునే విషయంపై బీజేపీ సీనియర్ నేత ఇంద్రసేనారెడ్డి క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో కనీసం బలం లేని పార్టీలతో పొత్తు పెట్టుకోవాలని కొంతమంది కల్పిత వార్తలు రాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీతో బీజేపీ పొత్తు కోసం ఆలోచిస్తోందని తరుణ్ చుగ్ మాట్లాడినట్లు వచ్చిన వార్తలు ఏమాత్రం వాస్తవం కాదని కొట్టి పారేశారు. దీని కంటే పచ్చి అబద్ధం ఏదీ లేదని తేల్చేశారు. టీడీపీతో పొత్తుకు సంబంధించి తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని తరుణ్ చుగ్ ఇప్పటికే వివరణ ఇచ్చారని చెప్పారు. టీడీపీతో బీజేపీ పొత్తు వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గతంలో పొత్తులతోనే తాము నష్టపోయామనే అభిప్రాయం పార్టీలో చర్చ జరుగుతోందని చెప్పారు. సామాన్య కార్యకర్తలు కూడా ఇలాంటి ఆలోచన చేయడం లేదన్నారు. తప్పుడు వార్తలు రాసే సంస్థల విశ్వసనీయత పోతుందంటూ చురకలంటించారు. పొత్తులకు వెళ్లేందుకు బీజేపీ సిద్ధంగా లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీజేపీ గెలుపు ఖాయమని ఇంద్రసేనారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ను ఇంటికి పంపి ప్రధాని మోడీ నాయకత్వంలోని బీజేపీని గెలిపించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## ఎమ్మెల్సీ కవితతో ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు భేటీ



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఏపీ బీఆర్ఎస్ నేతలు కలిశారు. ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ సహా పార్టీ నాయకులు రావెల కిషోర్ బాబు, పార్థసారథి కవితను కలిశారు. ఏపీలో పార్టీ బలోపేతంతో సహా తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నెల 2వ తేదీన తోట చంద్రశేఖర్ కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన విషయం తెలిసిందే. ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్?ను కేసీఆర్ ప్రకటించారు. ఏపీలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆయనకు సూచించారు. ఏపీలోనూ బీఆర్ఎస్ కు మంచి స్పందన లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంక్రాంతి తర్వాత ఏపీ బీఆర్ఎస్ ఆఫీసు.. తన ఆఫీసు కంటే బిజీ అయితదని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ తోట చంద్రశేఖర్ మీద పెద్ద బాధ్యత పెట్టామని.. దానికి ఆయన న్యాయం చేస్తారని కామెంట్ చేశారు.

# త్వరలో టీచర్ పోస్టుల భర్తీ

- మొదటి పేజి తరువాయి

భారత రాజ్యాంగం ప్రమాదకర స్థితిలో ఉన్నదని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీపై పోరాడేందుకే సీఎం కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించారని ఆమె గుర్తు చేశారు.
మతం పేరుతో రెచ్చగొడుతున్న బీజేపీ : మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్
కేంద్రంలోని బీజేపీ సర్కారు మతం పేరుతో వైషమ్యాలను రెచ్చగొడుతున్నదని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ దుయ్యబట్టారు. సమాజంలో భావజాల యుద్ధం నడుస్తున్నదని, ప్రగతిశీల ఉపాధ్యాయులు మౌనంగా ఉండొద్దని సూచించారు. ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయని.. సామాన్యులకు రోజు కూలీ రూ.300 వస్తే, అదానీ ఆదాయం మాత్రం రోజుకు రూ.1600 కోట్లు వస్తున్నదని వివరించారు. సీబీఐ, ఈడీ తరహాలో న్యాయమూర్తులను నియమిస్తామని కేంద్ర న్యాయశాఖ మంత్రి అంటున్నారని చెప్పారు. తెలంగాణ గవర్నర్‌కు రాజ్యాంగం గురించి తెలియదని, మంత్రి మండలి సలహా మేరకే నిర్ణయాలు తీసుకోవాలని, గవర్నర్లకు ప్రత్యేక అధికారాల్లేవని గుర్తు చేశారు.
ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) చట్టాన్ని రద్దు చేస్తావా? ఢిల్లీ పీఠాన్ని వదులుకుంటావా? అని మోదీ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ అనిత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి, డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావా రవి, ఉపాధ్యక్షులు రాములు, దుర్గాభవాని, కోశాధికారి లక్ష్మారెడ్డి, గాలయ్య, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్, టీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య పాల్గొన్నారు. అంతకుముందు ఉపాధ్యాయులు ఎర్రజెండాలు చేతబూని మహా ప్రదర్శన నిర్వహించారు.

## వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ప్రధానికి క్లాస్ తీసుకున్న పుతిన్

- మొదటి పేజి తరువాయి

ఉన్నతాధికారులు ఈ ఆన్ లైన్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్... ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్ పై మండిపడ్డారు. పుతిన్ క్యాబినెట్లో మంటురోవ్ పరిశ్రమల శాఖను కూడా పర్యవేక్షిస్తున్నారు. అంతేకాదు, రష్యా రక్షణ రంగ పరికరాల సరఫరా బాధ్యతలు కూడా ఆయనే మోస్తున్నారు. ఇటీవల కాలంలో మంటురోవ్ పనితీరు ఆశాజనకంగా లేదంటూ పుతిన్ అసంతృప్తితో ఉన్నారు. రష్యా విమానయాన సంస్థ ఏరోఫ్లాట్ కు సివిల్, మిలిటరీ విమానాలు లీజుకు తీసుకునేందుకు 2.21 బిలియన్ డాలర్లను కేటాయించే శాఖ డెనిస్ మంటురోవ్ పర్యవేక్షిస్తున్నారు. అయితే, అటువైపు నుంచి శాఖాపరమైన అనుమతులు రాకపోవడం పుతిన్ ను చిర్రెత్తించింది. వీడియో కాన్ఫరెన్స్ లో మంటురోవ్ మాట్లాడుతూ, సెయింట్ పీటర్స్ బర్గ్ నగరంలో హెలికాప్టర్ ఇంజిన్ల తయారీ పరిశ్రమ స్థాపిస్తున్నట్టు తెలిపారు. అయితే, పుతిన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి చాలా సమయం ఉంది... ఏరోఫ్లోట్ సంస్థకు నిధులు ఎందుకు కేటాయించలేదని అడుగుతున్నా అంటూ మంటురోవ్ పై మండిపడ్డారు. "కాంట్రాక్టుపై ఎలాంటి సంతకాలు జరగలేదు, డైరెక్టర్లు నాకు అంతా చెప్పారు... ఏం, పిచ్చిచేష్టలు చేస్తున్నావా? కాంట్రాక్టుపై సంతకాలు ఎప్పుడు జరుగుతాయి? అంటూ మంటురోవ్ ను గట్టిగా నిలదీశారు. 700 విమానాలు, హెలికాప్టర్లు రక్షణశాఖతో కలిసి పనిచేయాల్సి ఉంటుందని తెలియదా? ఇది అత్యావశ్యకమైన విషయం... ఈ కాంట్రాక్టు విషయం నెలరోజుల్లో ఓ కొలిక్కిరావాలి" అంటూ పుతిన్ హెచ్చరించారు.

## పార్లమెంటు బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ ఖరారు

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన ద్రౌపది ముర్ము...తొలిసారిగా బడ్జెట్ సమావేశాల్లో లోక్‌సభ, రాజ్యసభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అటు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి ధన్యవాదాల తీర్మానం ప్రవేశపెట్టిన తర్వాత బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. అనంతరం కేంద్ర బడ్జెట్?పై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానం చెబుతారు. నీతి ఆయోగ్‌తో పూర్తి స్థాయిలో చర్చించాక బడ్జెట్‌ను రూపొందించనున్నారు. బడ్జెట్‌కు ఒక రోజు ముందు అంటే పార్లమెంట్?లో ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారు. ప్రధాన ఆర్థిక సలహాదారు డాక్టర్ వీ అనంత నాగేశ్వరన్ ఈ ఆర్థిక సర్వేను రూపొందిస్తారు. అటు బడ్జెట్ సమావేశాలకు కేంద్రం ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టింది. ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థిక నిపుణులతో నీతి ఆయోగ్ ప్రత్యేక సమావేశం నిర్వహించింది. వారి అభిప్రాయాలు, సలహాలు అడిగి తెలుసుకుంది. ఈ సమావేశంలోఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా పాల్గొన్నారు. 2024 ఎన్నికలకు ముందు మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టే చివరి బడ్జెట్ కావడంతో..బీజేపీ సర్కారు ఈ బడ్జెట్?పై ఎక్కువ దృష్టి పెట్టింది.

## బీజేపీ మంచి నాయకుడిని కోల్పోయింది



గుడిమల్కాపూర్ కార్పొరేటర్, బీజేపీ నేత దేవర కరుణాకర్ మృతిపట్ల ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రెండుసార్లు కార్పొరేటర్ గా పనిచేసిన కరుణాకర్ .. ప్రజలందరికీ సేవ చేయాలన్న దృక్పథంతో ఉన్న వ్యక్తి అని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలు గౌరవించి ఆత్మీయంగా పిలుచుకునే వ్యక్తి లేడనే వార్త తనని బాధిస్తోందని సంజయ్ తెలిపారు. కరోనా సమయంలో కరుణాకర్ పేద ప్రజలకు అన్ని రకాలుగా అండగా నిలిచారని సంజయ్ గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర మరువులేదని సంజయ్ చెప్పారు.

కార్పొరేటర్ కరుణాకర్ చనిపోవడం బాధాకరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పార్టీ తరపునే కాకుండా వ్యక్తిగతంగానూ సేవా కార్యక్రమాలు కూడా చేసేవారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. బోజగుట్టలో పేద ప్రజల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడారన్నారు. బీజేపీ ఒక మంచి, క్రమశిక్షణ కలిగిన నాయకుడిని కోల్పోయిందన్నారు. బీజేపీతో కరుణాకర్ కు ఉన్న బంధం విడదీయలేనిదని తెలిపారు.

## స్టార్టప్స్‌కు వెల్లువలా పెట్టుబడులు

- మొదటి పేజి తరువాయి

పెట్టుబడు లకు నికర లాభాలు వస్తాయన్న భరోసా ఉన్న చోట తమ నిధులను వెచ్చించేందుకు గల అవకాశాల కోసం ప్రపంచంలో ఎంతోమంది ఎదురుచూస్తున్నారని తెలిపారు. టీహబ్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అమెరికాకు చెందిన సీమాంతర పెట్టుబడుల సంస్థ డల్లాస్ వెంచర్ క్యాపిటల్ (డీవీసీ)ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.
ఇండియా ఫండ్ పేరుతో టీహబ్‌లోని స్టార్టప్‌లకు డల్లాస్ వెంచర్ క్యాపిటల్ నిధులు సమకూర్చనుంది. ఈ మేరకు మంత్రి కేటీఆర్ సమక్షంలో డీవీసీ టీహబ్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారత్ ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నదని, దేశానికి పెట్టుబడులు రాబట్టడం పెద్ద కష్టమేమీ కాదని అభిప్రాయపడ్డారు. వినూత్నమైన ఆలోచన, సృజన ఉన్న స్టార్టప్‌లకు నిధుల కొరత ఉండబోదని అన్నారు. అయితే స్టార్టప్‌లను ఎలా నిర్వహిస్తారు? డబ్బు వృథా కాకుండా వ్యాపారాన్ని ఎలా వృద్ధి చేస్తారనేదే ముఖ్యమైన అంశమని చెప్పారు.

### దేశానికి ఆదర్శంగా టీ హబ్

ప్రారంభించిన ఏడాదిలోనే అద్భుత పనితీరుతో టీహబ్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మంత్రి కేటీఆర్ కొనియాడారు. కొత్త స్టార్టప్‌లకు టీ హబ్ చిరునామాగా మారిందని, భారత్‌లో మొదటి ప్రైవేటు రాకెట్ టీ హబ్ నుంచే వచ్చిందని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా అనేక రంగాల్లో స్టార్టప్‌లు వస్తున్నాయని, హైదరాబాద్‌లోనే సుమారు [illegible] స్టార్టప్‌లు ఉన్నాయని తెలిపారు. 'ధ్రువ స్పేస్' సంస్థ హైదరాబాద్ నుంచి వచ్చి మొదటి ప్రయోగంలోనే నానో రాకెట్స్‌ని విజయవంతంగా నింగిలోకి పంపిందని పేర్కొన్నారు. డల్లాస్ వెంచర్ క్యాపిటల్ సంస్థ భారత్‌లో అనేక స్టార్టప్‌లను నెలకొల్పిందని, భారత్‌లో 25 వేల ఉద్యోగాలు కల్పించాలన్న ఆ సంస్థ ఆలోచన గొప్పదని ప్రశంసించారు.

ప్రపంచ వ్యాప్తంగా అనేక స్టార్టప్‌లకు సహాయం: డీవీసీ మేనేజింగ్ డైరెక్టర్ దయాకర్ ఆర్ పుస్కూర్
డల్లాస్ వెంచర్ క్యాపిటల్ ప్రపంచవ్యాప్తంగా అనేక స్టార్టప్‌లకు సహాయకారిగా ఉన్నదని డీవీసీ మేనేజింగ్ డైరెక్టర్ దయాకర్ ఆర్ పుస్కూర్ చెప్పారు. బీ2బీ భారత్‌లో రూపొందించిన స్టార్టప్ అని తెలిపారు. టీహబ్ సీఈవో శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ స్టార్టప్‌లను, వాటి వ్యాపారాన్ని విస్తృతపర్చేందుకు టీహబ్‌తో భాగస్వామ్యం దోహదపడుతుందని అన్నారు. తమ సంస్థ ఇప్పటికే కొత్త పోర్ట్‌ఫోలియో కంపెనీలతో కలిసి పనిచేస్తున్నదని చెప్పారు. గ్లోబల్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వినూత్న సాంకేతికతను రూపొందించడానికి తమవంతు కృషిచేస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్, డీవీసీ కో-ఫౌండర్ అబిద్ అలీ నీముచ్‌వాలా, శ్యామ్ పెనుమాక, గోకుల్ దీక్షిత్ పాల్గొన్నారు.

## ఖమ్మం సభతో జాతీయ రాజకీయాల్లో పెను మార్పు

- మొదటి పేజి తరువాయి

చాటి చెప్పాలని కార్యకర్తలకు సూచించారు. కూసుమంచిలో పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ తొలి బహిరంగ సభ ఖమ్మంలో జరుగుతోందన్నారు. ఢిల్లీ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులతో పాటు పలువురు జాతీయస్థాయి నాయకులు సభకు హాజరవుతారని ఆయన తెలిపారు. ఒకప్పుడు వ్యవసాయం దండగ అని చెప్పిన కొందరు బీజేపీ నేతలు ఇప్పుడు రైతుల గురించి మాట్లాడుతున్నారని హరీష్ రావు విమర్శించారు. కరెంటు, ఎరువులు ఇవ్వనోళ్లు రైతుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీజేపీ వ్యవసాయంలో మార్పులు తెస్తామని నల్ల చట్టాలు తెచ్చి .. 750 మంది రైతులను పొట్టన బెట్టుకుందని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వంలో ఆదాయం రెట్టింపు పక్కనబెడితే.. రైతుల పెట్టుబడి రెట్టింపు అయ్యిందన్నారు. చేపలు ఎండబెట్టడానికి కల్లాలు కట్టుకోమన్న బీజేపీ.. రైతులు కల్లాలు కట్టుకుంటే ఓర్వలేదన్నారు. ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ సభకు పాలేరు నుంచి 50 వేల మందికి తగ్గకుండా తరలిరావాలని హరీష్ రావు పిలుపునిచ్చారు.

## కేసీఆర్ ప్రసంగం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది : షర్మిల

- మొదటి పేజి తరువాయి

సీఎం కేసీఆర్ కొత్తగూడెం సభలో మాట్లాడిన ప్రసంగంపై వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రసంగం వింటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క రోజైనా ప్రజలను, ప్రజాస్వామ్యవాదులను, కనీసం జర్నలిస్టులకైనా గౌరవం ఇచ్చారా అంటూ షర్మిల ట్విట్టర్ లో ప్రశ్నించారు.

## బాలింతలనూ కాపాడలేని ప్రభుత్వం

- మొదటి పేజి తరువాయి

వైఖరితోనే కార్పొరేట్ వైద్యం అభివృద్ధి చెందుతోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రపంచ స్థాయి అని చెప్పుకుంటున్న హైదరాబాద్ లో ఇంత ఘోరమా ? అని కామెంట్ చేశారు. ఇబ్రహీంపట్నంలో కుటుంబ నియంత్రణ అపరేషన్ లో ఆపరేషన్ వికటించి 4 గురు బాలింతలు చనిపోయారని రేవంత్ రెడ్డి ఒకప్పటి ఘటనను గుర్తు చేశారు. ఆగస్టు చివరి వారంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి బాలింతలు మృత్యువాత పడ్డారన్నారు. 4 నెలల్లోనే మళ్లీ ఈ సంఘటన జరిగిందని, హైదరాబాద్ లోనే ఇలా ఉంటే ఇక మారుమూల పల్లెల్లో, అటవీ ప్రాంతాల్లో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్పత్రులంటేనే ప్రజలకు భయం వేస్తోందన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్? రావు మాటలకే పరిమితమయ్యారని, ఈ ఘటనకు ఆయనే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మృత్యువాత పడ్డ పేద, బాధిత కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్ట పరిహారం అందించాలని కోరారు.

## ఉపాధ్యాయులను సర్, మేడమ్ అని పిలవొద్దు


- మొదటి పేజి తరువాయి

టీచర్ అని పిలవడం చాలా లింగ తటస్థంగా ఉంటుందని చెప్పింది. ఇలా చేయడం అన్ని పాఠశాలల విద్యార్థుల మధ్య సమానత్వాన్ని పెంపొందించడానికి తోడ్పడుతుందని, టీచర్లతో విద్యార్థులకు ఉన్న అనుబంధాన్ని కూడా పెంచుతుందని కమిషన్ అభిప్రాయపడింది.

## రైతులకు బేడీలు వేసిన ఘనత కేసీఆర్ దే

బీజేపీ, బీఆర్ఎస్? పార్టీలు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి డిమాండ్ చేశారు. కేసీఆర్ ఖమ్మం జిల్లాలో అడుగుపెట్టకముందే మీడియాకు క్షమాపణ చెప్పాలన్నారు. గిరిజనులకు భూములు ఇస్తామని చెప్పి..అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఇచ్చిన భూములను లాగేసుకున్నారని ఆరోపించారు. సర్పంచుల మీద కేసీఆర్?కు కనీసం జాలి కూడా లేదన్నారు. ప్రజా రక్షకులుగా ఉండాల్సిన పోలీసులు భక్షకులుగా మారారని ఆరోపించారు. అర్ధరాత్రి సమయంలో ఇళ్లల్లోకి వెళ్లి కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టు చేయాల్సిన అవసరమేంటని రేణుకా చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం దివాళా తీసే పరిస్థితిలో ఉంటే అన్నింటిపై రేట్లు పెంచి సామాన్యుడిపై భారం మోపుతున్నారని రేణుకా చౌదరి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, రైతులకు బేడీలు వేసిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. 'ఖమ్మం కాంగ్రెస్ జిల్లా. రాబోయే ఎన్నికల్లో 10 అసెంబ్లీ, 2 పార్లమెంట్ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది. ఇక్కడ నో వేకెన్సీ, ఆల్రెడీ రిజర్వ్ డ్ ఫర్ కాంగ్రెస్' అని పేర్కొన్నారు.

# కాప్రా డివిజన్ లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం...



94
**(కాప్రా/శుభ తెలంగాణ/జనవరి 13)**కాప్రా డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడ లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ అసెంబ్లీ బి బ్లాక్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ కాప్రా డివిజన్ పత్తి కుమార్ లు పాల్గొన్నారు ఈ సమావేశంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ కమిటీ గురించి చర్చించడం జరిగింది చర్చించిన తర్వాత ఆమోదం కోసం అధిష్టానానికి పంపించడం జరిగింది.రాబోయే రోజుల్లో కాప్రా డివిజన్ లో ఎవరికి అధ్యక్ష పదవి వచ్చినా వారి ఆధ్వర్యంలో పనిచేస్తామని మాట్లాడుకోవడం జరిగింది సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తట్టుకొని కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే రాబోయే ఎన్నికల్లో ఈ కాప్రా డివిజన్లో అందరు కలిసికట్టుగా ఒక తాటిపైకి వచ్చి డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ కి అత్యధికంగా ఓటు బ్యాంకు తేవాలని కోరారు పత్తి కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త తో పాటు నాయకులు కలిసి డివిజన్ లో సమస్యలపై పోరాడుతామని ఏ కార్యక్రమం తీసుకున్న డివిజన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేపు శ్రీనివాసులు,సీనియర్ నాయకులు నాగరాజు, నాగ శేషు, జిల్లా బీసీ సెల్ సెక్రెటరీ మురళి, హైదరాబాద్ జాయింట్ కన్వీనర్ కమలాకర్,జగదీష్,ప్రశాంత్, సుమన్,సందీప్, శ్రీనివాస్ గౌడ్, రాము యాదవ్,లక్ష్మీ, వినోద్, డివిజన్ అధ్యక్షులు ఎస్సీ సెల్ నర్సింగ్ రావు, శివ,విజయ్ కుమార్, రాజు,సంతోష్,వీరారెడ్డి, శ్రీధర్ రెడ్డి,విజయ్, రవి,శివశంకర్, ఎంబారెడ్డి, పెద్ద ఎత్తున కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**తొర్రూర్ డివిజన్** :20 ఏండ్ల తర్వాత బాల్యమిత్రులు ఒకచోట కలుసుకోవడం చెప్పుకోలేని మధుర అనుభవం. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని స్థానిక జెడ్పీఎస్ఎస్ హైస్కూల్లో 2002-2003 విద్య సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సంజీవ్ కుమార్, బాలకృష్ణలు సంయుక్తంగా మాట్లాడుతూ...విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి, ప్రస్తుతం ప్రతి విద్యార్థి వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ..ఆనంద జీవితాన్ని గడుపుతున్నారని కొనియాడారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలుపుతూ..గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమిరెడ్డి, సంజీవ్ రెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాస్, లచ్చిరెడ్డి, వెంకన్న, సోమయ్య, భాగ్యలక్ష్మి, కరుణ సాగర్, ఆలీ, యాకయ్య, సత్యరెడ్డి, లక్ష్మీనారాయణ, యాకయ్య.... రామగిరి భాస్కరచారి మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న గోదాదేవి అమ్మవారు

- నేడు గోదారంగనాథుల కళ్యాణం



**తొర్రూర్ డివిజన్** :తొరూర్ డివిజన్ కేంద్రంలో కంటాయపాలెం రోడ్డు కు గల స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో, మండలంలోని అరిపిరాల ,అమ్మపురం గ్రామాల్లో గత నెల డిసెంబర్ 16 నుండి. ధనుర్ మాస వ్రత పూజ ప్రారంభమై భక్తుల సమూహంతో నిత్యం పూజలు ప్రత్యేక కార్యక్రమాలు స్వామివారికి తిరుప్పావై పాశురముల పారాయణం జరుగుతున్నాయి. కాగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో నేడు శనివారం సాయంత్రం 6 గంటలకు శ్రీ గోదా రంగనాదుల కళ్యాణం అత్యంత వైభవొపేతంగా, నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహకులు కుందూరు రాజేందర్ రెడ్డి, వికాస తరంగిణి అధ్యక్షురాలు కుందూరు గీతారెడ్డి, స్థానాచార్యులు,ఒలేటి యాదగిరాచార్యులు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుడు మన అపురూపమైన మానవజన్మను సార్థకం చేసుకోవడానికి ప్రతి దైవకార్యాలలో అందరు పాల్గొంటూ ఆ దైవ కృపకు పాత్రులమవుదాం అని అన్నారు. కావున స్వామి వారి కళ్యాణంలో పాల్గొనే వారు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు తీసుకుని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. అదేవిధంగా మిగతా ప్రాంతాల్లో కూడా భక్తులు పాల్గొని గోదారంగనాథుల ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు తెలిపారు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కథనాలు రాస్తున్న పత్రిక ప్రజాదర్బార్.

### జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్.




**తొర్రూర్ డివిజన్** :జిల్లాలో ఎవరి ఒత్తిళ్లకు తలగకుండా ప్రజా సమస్యలను వెలికి తీసి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కథనాలు రాస్తున్న ఏకైక పత్రిక ప్రజాదర్బార్ దినపత్రిక అని మహబూబాబాద్ జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్, తొర్రూరు జడ్పిటిసి, షూటింగ్ బాల్ రాష్ట్ర అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ దినపత్రిక 2023 నూతన మహబూబాబాద్ జిల్లా క్యాలెండర్ ను జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కొమ్మనబోయిన యాకయ్య, వర్కింగ్ జర్నలిస్టులు చేను రామకృష్ణ వెల్తురు పూర్ణరామచందర్, వేల్పుల మహేష్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు మాజీ సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జడ్పీ ఫ్లోర్ లీడర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తొర్రూరు ప్రాంతంలోనే కాకుండా జిల్లాలో కూడా ప్రజా సమస్యలను వెలి కి తీసి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కథనాలు రాస్తున్న పత్రిక ప్రజాదర్బార్ దినపత్రిక అని కొనియాడారు. మును ముందు కూడా మంచి మంచి కథనాలు రాసి సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించే విధంగా ప్రజాదర్బార్ దినపత్రిక కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, కర్నాల ఉపసర్పంచ్ పసులాది వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు రాయిశెట్టి వెంకన్న, ఉపేందర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.


## కంటి వెలుగును విజయవంతం చేయాలి

### తొర్రూరు ఎంపీపీ,జడ్పిటిసిలు అంజయ్య,శ్రీనివాస్



**తొర్రూర్ డివిజన్** :రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని జిల్లాను రాష్ట్రంలోనే ముందంజలో ఉంచాలని తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ లు అన్నారు.18 నుండి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఫేస్-2 లో భాగంగా నిర్వహించే కార్యక్రమంపై శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమానికై రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లు కేటాయించిందని తెలిపారు.జిల్లాలోని ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు చేయాలని, అవసరమైన వారికి ఉచితంగా కండ్లద్దాలు అందించనున్నామని స్పష్టంచేశారు.జనవరి 18న సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు.పథకానికి తొలి విడత సత్ఫలితాలు రావటంతో రెండో విడతకు శ్రీకారం చుట్టారని వివరించారు.కంటి చూపును నిర్లక్ష్యం చేస్తూ దృష్టిలోపంతో బాధపడుతున్నవారికి వెలుగు అందించేందుకు ప్రభుత్వం చరిత్రాత్మక కార్యక్రమాన్ని నిర్వహించనున్నదని తెలిపారు. కంటి పరీక్షలు,అద్దాలు,మందులు ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా అందజేయనున్నట్టు తెలిపారు. పరీక్షలు చేసిన నెల రోజుల్లోగా ప్రిస్క్రిప్షన్ అద్దాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాప్ ద్వారా ఎప్పటికప్పుడు అద్దాల డిమాండ్ తీర్చేలా ఆటోమెటిక్ ఆర్డర్ ఫెసిలిటీ ఉంటుందని పేర్కొన్నారు.అద్దాల బాక్స్ మీద బార్ కోడ్ ఉంటుందని, దాన్ని సాన్ చేయగానే లబ్ధిదారుల వివరాలు తెలిసేలా ఏరాట్లు చేసినట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగారపు కుమార్,డిఎల్పిఓ షర్పుద్దీన్, వైద్యాధికారులు డాక్టర్ మీరాజ్,డిపిఎంఓ వనాకర్ రెడ్డి,సీహెచ్ఓ రుద్రపతి విజయ్ కుమార్,ఎంపీఓ గౌస్,ఏపీవో పార్థసారథి,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



**తొర్రూర్ డివిజన్** :ఈ రోజు తొర్రూర్ లో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్ గ్రౌండ్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.అనంతరం గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు, బీజేపీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా శిక్షణ తరగతుల కన్వీనర్ పాకనాటి ధామోధర్ రెడ్డి, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా నాయకులు రాం మోహన్ రెడ్డి,పూసాల శ్రీమాన్, మహిళా మోర్చా తొర్రూరు అర్బన్ అధ్యక్షురాలు పల్లె రజిత, నాయకులు మంగళపళ్ళి యాకయ్య, పైండ్ల రాజేష్,,రవి, అనిల్ ,శ్రవన్, ఛలపతి రాజ్,గంధం రాజు, నూకల నవీన్, గణేష్, కొండ యాకన్న, భిక్షం నాయక్, రాము, సురేష్, శివ,వినయ్ శర్మ, రాజకుమార్, నడిగడ్డ సందీప్,ఉదయ్, సిద్దు లతో పాటు 25మంది మహిళలు పాల్గొనగా విజేత లకు ప్రథమ బహుమతి రూ 3116/, ద్వితీయ బహుమతి రూ 2116/,తృతీయ బహుమతి రూ 1116/లతో పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగింది...

## డివిజన్లో మౌలిక సదుపాయాల ఏర్పాటే లక్ష్యం

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్** : హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్ %డ% ఎస్బి, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సీతరాంపురం, బాబు జగ్జీవన్ రామ్ కాలనీలో పర్యటించారు. బాబు జగ్జీవన్ రామ్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో తరచూ డ్రైనేజీ పొంగి మురుగు నీరుతో విపరీతమైన దోమలు, దుర్వాసనతో వుంటున్నాము అని కాలనీ వాసులు తెలపడంతో వెంటనే స్పందించిన స్థానిక కార్పొరేటర్ అధికారులతో చర్చించి డ్రైనేజీ సమస్యపై శాశ్వత పరిష్కారం ఏర్పాట అయ్యేలా చేస్తామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా సీతారాంపురం కాలనీలో నీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హెచ్ఎమ్డబ్ల్యూఎస్ %డ% ఎస్బి అధికారులతో కలిసి కాలనీలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ %డ% ఎస్బి మేనేజర్ రాజు, ఏఈ నరేంద్ర తేజ, కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, రాజప్ప నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిట్లంలో కంటి వెలుగు కార్యక్రమానికి ఏర్పాట్లు.



కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని శుక్రవారం నాడు కంటి వెలుగు కార్యక్రమంలో, భాగంగా ఏర్పాట్లను పరిశీలించిన మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు పిట్లం మండల వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ పరిశీలించారు. సందర్భంగా ఏర్పాట్లపై, సిబ్బందికి ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో, ఉండాలని సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ బ్రహ్మం, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే కాంగ్రెస్ పార్టీ బలోపేతం

- కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు
- చెవిటి సధాకర్,
- సోమ రాజశేఖర్



**తొర్రూర్ డివిజన్** :సమిష్టి కృషితోనే కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెవిటి సధాకర్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ లు అన్నారు.శుక్రవారం పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 అసెంబ్లీ ఎన్నికల్లో టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.ఈనెల 26న చేయి చేయి కలుపుదాం కాంగ్రెస్ కు కాపాడుకుందాం అనే నినాదంతో రేవంత్ రెడ్డి చేపట్టిన యాత్రను విజయవంతం చేయాలన్నారు. గ్రామాలలో జెండా ఎగురవేసి గ్రామ గ్రామాల నుండి కార్యకర్తలు భారీ సంఖ్యలో తల్లి రావాలని కోరారు.అందరూ ఒక తాటిపై ఉండి విభేదాలు మంచి విభేదాలు వచ్చి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం ఉందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ కమిటీ అధ్యక్షులుగా సధాకర్, సోమ రాజశేఖర్ లను రెండవసారి కొనసాగించాలని పార్టీ నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్,జిల్లా నాయకులు కందాడి అచ్చిరెడ్డి, కోటగిరి సుదర్శన్,చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మెరుగు మల్లేశం గౌడ్, వెంకట్ రెడ్డి, నల్ల మాస సమ్మయ్య,బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్,ఓబిసి మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ భూసాని రాము, ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ యాదవ్, వెంకటరెడ్డి ప్రజాప్రతినిధులు రఘురాజు, గిరిధర్, అరవింద్, వల్లపు రమేష్, నాయకులు రాయిపల్లి రాజు, అమర్ సింగ్, పరశురాం,యూత్ నాయకులు తండా రవి యాదవ్, తూర్పాటి రాంబాబు,వీరమనేని రాజు, నీతిష్ మురళి మంగలపల్లి యాకయ్య దేవందర్ అశోక్ రాము ప్రవీణ్ మహేష్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి మెడికల్ ఫార్మసీ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన తహసిల్దార్.



కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని పిట్లం మండల తాహాసిల్దార్ రామ్మోహన్ రావు చేతుల మీదుగా యాదగిరి మెడికల్ ఫార్మసీ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదగిరి బ్రదర్స్ కరోనా కష్టకాలంలో, ప్రజలకు చేసిన సేవలకు వారు అభినందించారు. మరియు టీబి ముక్త పేషెంట్లకు నిత్యవసర సరుకులు అందజేస్తూ ప్రజల పట్ల సేవాభావంతో పనిచేస్తున్నారని యాదగిరి బ్రదర్స్ బేష్ అని అన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలకు క్యాలెండర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాలివాహన సంఘం ఉపాధ్యక్షులు కే యాదగిరి, మరియు జితేందర్, బుర్రేపు బాలరాజ్, అప్రోచ్, తదితరులు పాల్గొన్నారు.

# మోషన్ కాలేజీ టాలెంట్ టెస్ట్ మెరిట్ విద్యార్థులకు అవార్డుల ప్రదానం

- టాప్ 10 విద్యార్థులకు 10 లక్షల స్కాలర్ షిప్ అందజేత
- తాటికొండ రమేష్
- వైస్ చాన్సలర్, కాకతీయ యూనివర్సిటీ




హన్మకొండ జిల్లా నక్కలగుట్ట కాకతీయ హరిత హోటల్ నందు మోషన్ కాలేజీ టాలెంట్ టెస్ట్ లో మెరిట్ సాధించిన విద్యార్థులకు అవార్డ్స్, మెమంటో మరియు స్కాలర్షిప్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిదిగా హాజరైన కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ తాటికొండ రమేష్ మాట్లాడుతూ ఐఐటీ మెడికల్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్యాసంస్థ అయినా రాజస్థాన్ కోటా కు సంబందించిన మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ వరంగల్ లో స్థాపించడం ఎంతో గర్వకారణం అని, దీని వలన వరంగల్ ప్రజలకు ఎంతో లాభాదాయకం అని అన్నారు. వరంగల్ విద్యార్థులు ఇప్పటి నుండి ఐఐటీ, నీట్ కోచింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేదని అన్నారు. మోషన్ కాలేజీ వారు నిర్వహించిన టాలెంట్ టెస్టులో మొదటి పది ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 10 లక్షల స్కాలర్షిప్ అందివ్వడం అలాగే టాలెంట్ పరీక్ష వ్రాసిన విద్యార్థులందరికీ ఫీజులో 30% రాయితీ ఇవ్వడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఐఐటీ, మెడికల్ కాలేజీలో సీట్లు సులబంగా సాదించాలంటే ఎలాంటి ప్రణాళికతో, ఎలా కష్టపడి చదవ వలసి ఉంటుందో కాకతీయ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ, ఆర్ఇసి ప్రొఫెసర్ సతీష్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోషన్ టాలెంట్ ఎక్సమ్ లో మొదటి 10 ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు 10 లక్షల రూపాయల స్కాలర్షిప్ లు, మిగితా 110 మంది వివిధ స్కూల్ లో టాపర్ గా నిలిచిన విద్యార్థులకు మెమొంటో షీల్డ్స్ అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ బ్రాంచ్ మేనేజర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ చిర్ర గణేష్, ట్రస్మ వరంగల్ జిల్లా అధ్యక్షులు రమేష్ రావ్, ట్రస్మ వరంగల్ బాధ్యులు సంగ వెంకట్రాజం మరియు ఉపేందర్, శంకర్, దాడి మల్లయ్య, పంజాల మధు, సురేష్ మరియు కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో క్రీడ పోటీలు.




కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పిట్లం ఆధ్వర్యంలో క్రీడ పోటీలు నిర్వహించారు. గెలిచిన విజేతలకు పిట్లం ఎంపిపి కవిత విజయ్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది, మొదటి బహుమతి యవాత్మల్ క్రీడాకారులు మయూర్ టీమ్ గెలుచుకోగా వారికి 5000/- నగదు, మేమెంతో,సర్టిఫికెట్ అందుకున్నారు,రెండవ బహుమతి పిట్లం మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ పాషా,అవుసుల అరవింద్ గెలుచుకున్నారు,వీరికి 3000/-నగదు, మెమెంటో ,సర్టిఫికెట్ అందచేయడం జరిగిండు, మూడవ బహుమతి అఖిల్ ,గౌతమ్ టీం గెలుచుకున్నారు,వీరికి మెమెంటో, సర్టిఫికెట్ అందచేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పిట్లం మండల అధ్యక్షులు బుగుడాల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు బొడ్ల రాజు, బాన్సువాడ డివిజన్ చైర్మన్ వేణుగోపాల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు స్థానిక బ్యాంకుల్లోనే తీసుకోవాలి



**ఇబ్రహీంపట్నం,** మంచాల మండలంలోని బండ లేమూర్ గ్రామానికి చెందిన జోగు కృష్ణ, బద్దుల జ్యోతీ లు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన ఖర్చులు రు.19000లు, రు.21000 లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో మంజూరి కావడం జరిగింది. ఈ చెక్కులు నేడు బాధితులకు అందజేయడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు స్థానిక బ్యాంకుల్లో తీసుకునేలా చర్యలు చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని సిపిఎం నాయకులు అన్నారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పొచమోని కృష్ణ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చే డబ్బులు నిరుపేదల కు ఆర్థికంగా వెసలుబాటు ఇస్తుంది. కానీ వచ్చిన చెక్కులు స్థానిక బ్యాంకులో తీసుకోకుండా నగరంలో ఉన్న బ్యాంకు కు బాధితులను పంపిస్తున్నా రని అన్నారు. బాధితులు నగరానికి పోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున స్థానిక బ్యాంకుల్లోనే చెక్కులు తీసుకుని డబ్బులు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి జోగు శ్రీనివాస్, జోగు జగదీశ్వర్, జోగు చిరంజీవి, మలం జంగయ్య, బి రాములు, బి యాదయ్య, తదతరులు పాల్గొన్నారు.

## సఖి సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి...

**ఎన్జీవో సుబ్బలక్ష్మి సిఏ సుశీల**

**ఎల్బీనగర్** :మహిళా సమస్యలపై సఖి సెంటర్ ద్వారా తక్షణ పరిష్కారా లభిస్తున్నాయని ఎన్జీవో సుబ్బలక్ష్మి సీఏ సుశీల పేర్కొన్నారు.శుక్రవారం రోజున రంగారెడ్డి జిల్లా వనస్థలిపురం సఖీ సెంటరులో మహిళా సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సఖి సెంటర్లో మొక్కలు నాటి పరిసరాల పరిశుభ్రత పై పచ్చదనంపై అవగాహన కార్యక్రమం నిర్వహించి.ఎన్.జి.ఒ లక్ష్మి ప్రియదర్శిణి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో లీగల్ గౌరీ, పోలీస్ సిబ్బంది, బండి సుమన్, కిషన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద రెండవ పెద్దగట్టు జాతర ఫిబ్రవరి 5 నుండి 9 వరకు ఘనంగా నిర్వహించాలి.





- పెద్దగట్టు జాతర పై సూర్యాపేట జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ తో చర్చిస్తున్న మంత్రి జగదీష్
- అధికారులకు పనులోని నాణ్యత పాటించాలి
- ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ పై పటిష్ట చర్యలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం
- రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంట కండ్ల జగదీష్ రెడ్డి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ మరియు గట్టు చైర్మన్ కోడి సైదులు.

తెలంగాణ రాష్ట్రంలో రెండో అతి పెద్ద జాతరగా పేరొందిన పెద్దగట్టు జాతర పనులను అధికారులు నిబద్ధతతో చేపట్టి జాతరను విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంట కండ్ల జగదీష్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వచ్చే నెల ఫిబ్రవరి 5 నుండి 9 వరకు నిర్వహించే శ్రీ లింగమంతుల స్వామి జాతర పనుల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్, జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ లతో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాతో పాటు ఇతర జిల్లాలు నుండి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున జాతరలో ఎక్కడకూడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు నిబద్ధతతో నిర్దేశించిన సమయానికి అన్ని పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణకు రూట్ మ్యాప్ ప్రకారం పటిష్ట చర్యలు చేపట్టాలని అలాగే బస్టాండ్ ప్రాంతములో యూటర్న్ ద్వారా బస్సులు వచ్చి వెళ్లే విదంగా ఉండాలని మంత్రి తెలిపారు. జాతరలో నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలని అలాగే త్రాగునీరు, రోడ్లు, మరుగుదొడ్లు,నిరంతర విద్యుత్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే సౌండ్ ప్రూఫ్ జనరేటర్లను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు. గుట్టపై క్షౌరశాల పక్కనే స్నానమాచరించడానికి ప్రత్యేక షవర్స్ ఏర్పాటు చేయాలని మంత్రి అన్నారు. స్త్రీలకు ప్రత్యేక స్నానాల గదులు వాటి వద్ద నీరు నిరంతరం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.గుట్టచుట్టు ఉన్న రైతుల భూములను స్వాధీనం చేసుకొని ముందుగా రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించి చదును చేయించాలని మంత్రి ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రతి జంక్షన్ వద్ద తప్పక పోలీసులు విధులు నిర్వహించాలని ఎక్కడ కూడా ప్రోటోకాల్ సమస్యలు రాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు మంత్రి సూచించారు. పక్కనే ఉన్న చెరువులో నీరు అధికంగా ఉన్నందున భక్తులు చేరువు లోకి వెళ్లకుండా బారికెట్లు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ యస్. మోహన్ రావు, పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు యాదవ్., ఆర్.డి.ఓ రాజేంద్ర కుమార్, సి.ఈ. ఓ సురేష్, సి.పి.ఓ జి. వెంకటేశ్వర్లు, పి.ఆర్. ఈ. ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్.అండ్ బి ఈ. ఈ యాకుబ్, డి ఎం హెచ్ ఓ కోటాచలం, మున్సిపల్ కమిషనర్ రామనుజుల రెడ్డి, మిషన్ భగీరథ యం.వేంకటేశ్వర్లు. డి.ఎస్.పిలు నాగభూషణం,రవి, వెంకటేశ్వర రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర సంఘం నూతన కమిటీ ఎన్నిక

### నియోజకవర్గం కుమ్మర యువత అధ్యక్షులుగా కొండాపురం నాగరాజు




**ఇబ్రహీంపట్నం,** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో నూతనకుమ్మర యువజన విభాగం కమిటీ ఏకగ్రీవ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కుమ్మర యువత అధ్యక్షులు ఆడాల గణేష్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కుమ్మర అధ్యక్షులు కాసుల పాండు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.నూతన నియోజకవర్గం కుమ్మర యువత అధ్యక్షులుగా కొండాపురం నాగరాజు,ప్రధాన కార్యదర్శిగా చిలుకూరి జంగయ్య , ఉపాధ్యక్షుడు బస్వాపురం దశరథ ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ కుమ్మర సంఘానికి అధ్యక్షులుగా నియమించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అలాగే కుమ్మర సంఘానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. నూతన కమిటీకి సంఘం వారు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాచారం మండలం అధ్యక్షులు శ్రావణ్ కుమార్,మంచాల అధ్యక్షులు మాడుపాకుల యాదగిరి,డాక్టర్ జయప్రకాష్ ,కుమ్మర సంఘం యువత సీనియర్ నాయకులు బస్వాపురం కృష్ణ సిలువేరు కొండల్, చిలుకూరి శ్రీకాంత్, చిలుకూరి బాలరాజ్, కొండాపురం శంకర్,ఉపాధ్యక్షుడు లడ్డు,కార్యదర్శిలుగా భాస్కర్ పాల్గొన్నటువంటి కుమ్మర సంఘం అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ భవన నిర్మాణాలు కూల్చివేతలు



**మేడ్చల్ జిల్లా** : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మోహన్ రావు కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ, ఆనంద్ నగర్, మార్వాడి లైవ్ కాలనీలలో బౌల అంతస్తులు ఎలాంటి పర్మిషన్ లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారికంగా కార్పొరేషన్ కు ఎలాంటి ఆదాయం లేకుండా కార్పొరేటర్లు గండికోడుతూ కార్పొరేటర్ల కనుసైగలలో జరుగుతున్న అక్రమ భవన నిర్మాణాలను ఇన్ఫోర్స్మెంట్ టీం సహకారంతో కూల్చి వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫైర్ డిపార్ట్మెంట్ సీఐ శేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ఈఈ రంజిత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్, జవహర్ నగర్ సిఐ చంద్రశేఖర్, ఎస్సై మోహన్, అనిల్ మున్సిపల్ టి పి ఎస్ స్రవంతి టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ పాండు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగకు ఊరికి వెళ్లే వారికి ఇబ్రహీంపట్నం పోలీసుల సూచన



**ఇబ్రహీంపట్నం,** సంక్రాంతి పండుగకు ఊళ్లకి వెళ్లే వారికి రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం పోలీసులు పలు సూచనలతో కూడిన వాల్పోస్టర్లను ఆటోలకు అతికించి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎస్.హెచ్.ఓ జీ రామక్రిష్ణ మాట్లాడుతూ ప్రజలు ఊరికి వెళ్లే సమయంలో వీలైనంతవరకు ఇంటిలో విలువైన వస్తువులు నగదు పెట్టకుండా వాటిని బ్యాంకు లాకర్లో లేదా భద్రంగా ఉన్నచోట దాచుకోవడం ఉత్తమమని తెలిపారు. ఇంటి ముందు తలుపులకు సెంటర్ లాక్ వేసి బయటకు పెట్టకండని, ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచాలని , బయట గేటుకు లోపల నుండి తాళం వేయాలని , ఇంట్లో ముందు గదిలో లైట్ వేసి ఉంచాలని , పాలు పోసే వారికి పేపర్ బాయ్ కి తాము వచ్చేవరకు రావద్దని చెప్పాలని , ఇంట్లో ఇనుప బీరువాలో ఎట్టి పరిస్థితుల్లోనూ నగదు , బంగారు ఆభరణాలు పెట్టకూడదని , బయటకు వెళ్లేటప్పుడు , వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు మెడలోని బంగారు ఆభరణాలు జాగ్రత్తగా చూసుకోవాలని , తమ ఇంటిలో , కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని , ఇంటికి తాళం వేసి వెళ్లేటప్పుడు తాళం కనిపించకుండా డోర్ వేసి వెళ్ళాలని , ప్రజలకు ఎవరి మీదనైనా అనుమానం వస్తే 100 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని పోలీస్ కంట్రోల్ రూమ్ 9494721100 కు గాని లేదా వాట్సాప్ నెంబర్ 9490 61 7 111 కు ఫోన్ చేయాలని( 9490617233 ఇన్స్పెక్టర్ జీ రామక్రిష్ణ, 9490617455 సబ్ ఇన్స్పెక్టర్లు వీ మారయ్య, ఎ శేఖర్ మరియు పీ కృష్ణారెడ్డి పియస్ ఇబ్రహీంపట్నం)స్థానిక ప్రజలకు ఎస్.హెచ్.ఓ జీ రామక్రిష్ణ సూచించారు.

## నిరంతర శ్రమ తోనే విజయం సాధ్యం



వ్యక్తి తన ఆశయసాధన కోసం నిరంతరం శ్రమిస్తూ ఉంటేనే లక్ష్యం చేరుకోవచ్చని అందుకు మార్గ దర్శకులు స్వామి వివేకానంద సూక్తులే ఆదర్శమని పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు.త్యాగరాజ గాన సభ లో శుక్రవారం తెలుగు భాష చైతన్య సమితి, త్యాగరాజ గాన సభ, అక్షర కౌముది సంస్థ, పాలడుగు నాగయ్య సాహిత్య కళాపీఠం, లక్ష్య సాధన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు, వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ ఒక గొప్ప వ్యక్తిత్వం గల మహనీయుల సూక్తులు నేటి యువతరానికి ఎంతో దోహద పడతాయి అని అన్నారు.స్వామి వివేకానంద కు అపారమైన మేధస్సు ఉన్నదని అన్నారు. అమెరికా చికాగో లో వివేక నంద చేసిన ప్రసంగం అందరినీ ఎంతగానో ఆకట్టుకుందనీ అన్నారు.అతి పిన్న వయసులోనే యావత్ జాతిని జాగృతం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద నీ అన్నారు.

తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు బడే సాబ్ మాట్లాడుతూ వివిధ సంస్థల సహాయ సహకారాల తో ఎందరో మహనీయుల జయంతులను నిర్వహిస్తూ యువతను ప్రోత్సహించడమే తమ సంస్థ లక్ష్యమని అన్నారు.

అక్షర కౌముది సంస్థ అధ్యక్షులు తులసి వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ సనాతన ధర్మం, ఆధ్యాత్మిక అమృతవాహిని అందిస్తూ ,శ్రమైక జీవన పయనంలో నిత్యం పరిశ్రమిస్తే విజయ తీరాలకు సులువుగా చేరుకోవచ్చు అని అన్నారు.స్వామి వివేకానంద జీవన కాలం తక్కువ అయినా కానీ తరతరాలకు వెలుగుల జ్ఞాన పరంపరను అందించిన తత్వ యోగి వివేకానంద అని అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త యోగేష్ ప్రభు మాట్లాడుతూ మన దేశం కర్మ భూమి ,యోగ భూమి , ఎంతో అపారమైన మేధస్సు ఉన్న వైజ్ఞానిక దేశం మన భరతఖండం అని అన్నారు.ఆధ్యాత్మిక చింతన ద్వారానే అనుకొన్న లక్ష్యం సాధించ వచ్చు అని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రముఖ కవి గంట మనోహర్ రెడ్డి, కవి ,రచయిత అనువాదకులు డా!! రాయారావు సూర్య ప్రకాష్ , జలమండలి అధికారి కొండ మోహన్, కవి రామకృష్ణ చంద్ర మౌళి కవయిత్రి రాధకుసుమ, పరిమి వెంకట సత్యమూర్తి, సీత లక్ష్మి, ప్రవీణ్, డా నాగేశ్వర రావు, వివిధ రంగాల్లో కృషి చేసిన యువకులకు అవార్డుల ప్రదానం చేశారు.

## అంబర్ పేట్ సీఐ సుధాకర్ అరెస్ట్

హైదరాబాద్ లోని అంబర్ పేట్ సీఐ సుధాకర్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. ల్యాండ్ రిజిస్ట్రేషన్ పేరుతో కేసులో వనస్థలిపురం పోలీసులు సీఐ సుధాకర్ ను అరెస్ట్ చేశారు. ఎన్ఆర్ఐ ని చీటింగ్ చేసిన కేసులో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఎన్ ఆర్ఐ నుంచి సుధాకర్ రూ.54లక్షలు తీసుకున్న కేసులో అరెస్ట్ చేశారు. కాసేపట్లో ఆయనను పోలీసులు రిమాండ్ కు తరలించనున్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com